# LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING
## (Autonomous)
### (Accredited By NAAC and NBA, ISO 9001:2015 Certified Institution Affiliated to JNTUK)

## NSS UNIT

**Activity Name: Awareness Program and Medical on "Common Orthopaedic Issues"**
**Resource Person: Dr.M.J.Naidu, Senior Orthopedic Surgeon, M.J.Naidu Hospitals, Vijayawada**
**Date of the Program: 14-06-2019**
**Place: LBRCE Campus**

**Activity Report:**
NSS Unit of LBRCE organized Awareness Program and Medical Camp on "Common Orthopaedic Issues" on 14th June 2019. Dr.M.J.Naidu from M.J.Naidu Hospitals, a famous orthopaedic surgeon was acted as resource person.This programme was planned in a way to bring in awareness among staff and faculty to be aware of unhealthy food habits which leads to orthopaedic issues. He highlighted the problems associated with orthopaedic issues, he advised the attendees about orthopaedic problems .The programme was initiated by Dr.K.Appa Rao, the Principal of LBRCE with an informative speech on the need and ways to keep our healthy life and cautions required in orthopaedic problems. The volunteers along with Dr.P.Ashok Reddy, Programme Officer of NSS Unit, LBRCE, and a few faculties helped organizing this programme.

**Snapshots of the Program**



Dr.K.Appa Rao, Principal inaugurating the Program and addressing the gathering



Dr.M.J.Naidu, Senior Orthopedic Surgeon highlighting the common orthopaedic issues



Dr.M.J.Naidu, Senior Orthopedic Surgeon Interacting with staff about orthopaedic issues




Dr.K.Appa Rao, Principal attending the medical camp

**Press Clippings**

# ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ ఎంజే నాయుడు

**మైలవరం:** ఆరోగ్యంపై శ్రద్ధ అవసరమని, శరీరంలో మోకీలు ఒక అద్భుతమైన అవయవమని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎంజే నాయుడు తెలిపారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎంజే నాయుడు చారిటబుల్ ట్రస్టు, విజయవాడ సౌజన్యంతో అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఎముకలు అరుగుదల, మోకాళ్ళ నొప్పులు నివారణపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డాక్టర్ నాయుడు మాట్లాడుతూ సాధారణంగా 45 సంవత్సరాలు పైబడిన వారిలో మోకాళ్ళ నొప్పులు రావడం సాధారణమని, కానీ విటమిన్ల సమతుల్యత వలన, సక్రమమైన ఆహారం తీసుకోపోవడం వలన, ఫ్లోరైడ్ నీటి వాడకం వలన శరీరంలో కాల్షియం తగ్గుతుందని, ఆ ప్రభావం ఎముకలు, కీళ్ళపై పడుతుందన్నారు. కాల్షియం తగ్గకుండా చూసుకోవాలన్నారు. రోజు ప్రాణాపాయం చేయడం వలన మోకాళ్ళ నొప్పులు అలాగే ఇతర ప్రదేశాలో ఉండే అరుగుదల నివారించవచ్చన్నారు. ప్రస్తుత ఆధునిక పద్ధతుల్లో సర్జరీలు లేకుండా మూలకణం ద్వారా చికిత్స చేస్తున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ కే తిమ్మారెడ్డి, ఎంజే నాయుడు చారిటబుల్ ట్రస్టు నిర్వహణ అధ్యక్షురాలు ఎం.మాధవి, ఎంజే నాయుడు డాక్టర్స్ బృందం, ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు వావిలాల రజనీకాంత్ శర్మ పాల్గొన్నారు.

సాక్షి Sat, 15 June 2019
https://epaper.sakshi.com/c/40396439

ఈనాడు
epaper.eenadu.net

# మూలకణ చికిత్సతో కీళ్ల వ్యాధులకు పరిష్కారం



మాట్లాడుతున్న ఎంజే నాయుడు

**మైలవరం:** మనుషుల్లో కీళ్ల, ఎముకల సమస్యలను శస్త్ర చికిత్స అవసరం లేకుండానే అధునాతన పద్ధతుల్లో మూలకణ విధానం ద్వారా చికిత్స చేయవచ్చని విజయవాడ ఎంజే నాయుడు ఆస్పత్రి నిర్వాహక వైద్యుడు ఎంజే నాయుడు పేర్కొన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల అధ్యాపకులు, సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కీళ్లు, ఎముకల వ్యాధులకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. మనిషి మోకాళ్లపై అధిక భారం పడుతోందని, జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సాధారణంగా 45 సంవత్సరాలు దాటిన వారిలో మోకాళ్ల నొప్పులు వస్తుంటాయని తెలిపారు. విటమిన్ల లోపం, సమతుల ఆహారం తీసుకోకపోవడం వంటి అంశాలు ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. రోజూ ప్రాణాయామం చేయడం ద్వారా మోకాళ్ల నొప్పులను నివారించవచ్చని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ ఆరోగ్యపరమైన అంశాలను నిపుణుల ద్వారా తెలుసుకోవడం మంచిదని పేర్కొన్నారు. ప్రోగ్రాం అధికారి పి.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో, కళాశాల దత్తత గ్రామంలో వివిధ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఫ్రా డైరెక్టర్ కె.తిమ్మారెడ్డి, ఆస్పత్రి ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహణ అధ్యక్షురాలు ఎం.మాధవి, వైద్యుల బృందం పాల్గొన్నారు.

Date : 15/06/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, MYLAVARAM ) PageNo : Page 02

(Dr.P. ASHOK REDDY)
NSS Program Officer

(Dr.K.APPA RAO)
Principal